# ఛందస్సు

101. కింది వాటిలో వేదాంగానికి చెందింది?

1) సంధి 2) ఛందస్సు 3) అలంకారం 4) సమాసం

102. 'ఛందోహీనమైన శబ్దం లేదు. శబ్ద వర్జితమైన ఛందస్సులేదు' అని చెప్పింది?

1) భామాహుడు 2) దండి 3) జగన్నాథ పండితుడు 4) భరతముని

103. తెలుగు పద్యానికి ఉచ్ఛ్వాస నిశ్వాసాల వంటివి?

1) యతిప్రాసలు 2) వృత్తములు 3) మాత్రలు 4) జాతులు

104. వృత్త పద్యాలు ఏ భాషా ప్రభావంతో తెలుగులో ఉన్నాయి?

1) ప్రాకృతము 2) దేశ్య 3) సంస్కృత 4) ఆంగ్లం

105. పద్య, గేయ లక్షణాలను తెలిపే శాస్త్రం?

1) జ్యోతిషం 2) శిక్ష 3) వ్యాకరణం 4) ఛందస్సు

106. పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని ఏమంటారు?

1) యతి 2) ప్రాస 3) లయ 4) గణం

107. 'యతి' అనేది దేని ప్రధానం?

1) హల్లు 2) ఉభయాక్షరం 3) అచ్చు 4) ఇవన్నీ

108. యతిని 'ఆద్యోవళిః' అని చెప్పింది?

1) తిక్కన 2) నన్నయ 3) కేతన 4) పోతన

109. యతికి ఉన్న ఇతర పేర్లు?

1) విరతి 2) విరామం 3) శ్రాంతి 4) ఇవన్నీ

110. పద్యపాదంలోని రెండో అక్షరాన్ని ఏమంటారు?

1) విశ్రాంతి 2) ప్రాస 3) శ్రమం 4) విరతి

111. హల్లు ప్రధానంగా కలిగింది ?

1) ప్రాస 2) యతి 3) వళి 4) విరామం

112. ఏకమాత్ర కాలంలో ఉచ్ఛరించే దాన్ని ఏమంటారు?

1) పొల్లుహల్లు 2) గురువు 3) ప్లుతం 4) లఘువు

113. గురువు అంటే ఎన్ని మాత్రల కాలంలో ఉచ్ఛరించగలిగేది?

1) ఏక 2) ద్వి 3) త్రిమాత్ర 4) అర్ధమాత్ర

114. మూడు మాత్రల కాలంలో ఉచ్ఛరించగలిగే దాన్ని ఏమంటారు?

1) గురువు 2) ప్లుతము 3) లఘువు 4) పొల్లుహల్లు

115. మూడక్షరాలతో ఏర్పడే గణాలు?

1) ఆరు 2) పదహారు 3) పది 4) ఎనిమిది

116. న, హ అనే గణాల్ని ఏమంటారు?

1) ఇంద్ర 2) చంద్ర 3) సూర్య 4) ఇవన్నీ

117. కింది వాటిలో గురువు కానిది ?

1) దీర్ఘాక్షరం 2) సున్నాతో ఉన్న అక్షరం

3) హ్రస్వ సంయుక్తాక్షరం 4) పొల్లు హల్లుతో ఉన్న అక్షరం

118. సంస్కృతంలో మూడక్షర గణాలకు ఏమని పేరు?

1) మిశ్రమం 2) ఖండం 3) చంద్రగణాలు 4) నిసర్గ గణాలు

119. భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు వచ్చే వృత్త పద్యం?

1) ఉత్పలమాల 2) శార్దూలం 3) మత్తేబం 4) చంపకమాల

120. 1వ అక్షరానికి 10 వ అక్షరానికి యతి మైత్రి కుదిరే పద్యం?

1) శార్దూలం 2) చంపకమాల 3) ఉత్పలమాల 4) మత్తేభం

121. చంపకమాలలో వచ్చే గణాలు ?

1) సభరనమయవ 2) నజభజజజర 3) భరనభభరవ 4) మసజసతతగ

122. చంపకమాలలో ఏయే అక్షరాలకు యతి మైత్రి చెల్లుతుంది?

1) 1-13 2) 1-11 3) 1-14 4) 1-10

123. 'మసజసతతగ' అనే గణాలు వచ్చే వృత్తపద్యం?

1) చంపకమాల 2) మత్తేభం 3) ఉత్పలమాల 4) శార్దూలం

SAKSHI

124. ఏకాక్షర గణం వచ్చే వృత్తపద్యం?

1) శార్దూలం 2) మత్తకోకిల 3) చంపకమాల 4) మత్తేభం

125. 1వ అక్షరానికి 13వ అక్షరానికి యతిమైత్రి చెల్లే పద్యం?

1) ఉత్పలమాల 2) మత్తేభం 3) శార్దూలం 4) చంపకమాల

126. మత్తేభ పద్యంలో వచ్చే గణాలు ?

1) సభరనమయవ 2) భరనభభరవ 3) నజభజజజర 4) మసజసతతగ

127. మత్తేభ పద్యంలో ఏయే అక్షరాలకు యతి మైత్రి చెల్లుతుంది?

1) 1-13 2) 1-14 3) 1-11 4) 1-10

128. 'మత్త కోకిల' పద్యంలో వచ్చే గణాలు?

1) రసజజభర 2) భరనభభరవ 3) నభరసజజగ 4) మసజసతతగ

129. మత్తకోకిల పద్యంలో ఏయే అక్షరాలకు యతిమైత్రి చెల్లుతుంది?

1) 1-10 2) 1-12 3) 1-11 4) 1-14

130. కింది వానిలో వృత్తపద్యం కానిది ?

1) మత్త కోకిల 2) కందం 3) చంపకమాల 4) శార్దూలం

131. 'నల, నగ, సల, భ, ర, త' అనేవి ఏ గణాలు?

1) నిసర్గ గణాలు 2) చంద్రగణాలు 3) సూర్య గణాలు 4) ఇంద్రగణాలు

132. ద్విపద పద్యంలో వచ్చే గణాలు?

1) 3 సూర్య 1 ఇంద్ర 2) 2 ఇంద్ర 2 సూర్య

3)1 సూర్య 3 ఇంద్ర 4)3 ఇంద్ర 1 సూర్య

133. ప్రాస నియమం లేని ద్విపదను ఏమంటారు?

1) ద్విపద 2) మంజరీ ద్విపద 3) ద్విపద మాలిక 4) ఇవన్నీ

134. ద్విపదలో మొదటిగణం మొదటి అక్షరానికి ఏ గణం మొదటి అక్షరంతో యతి మైత్రి చెల్లుతుంది?

1) 3వ గణం 2) 4వ గణం 3) 2వ గణం 4) 5వ గణం

135. అన్నీ చతుర్మాత్రాగణాలు ఉండే పద్యమేదీ?

1) సీసం 2) ద్విపద 3) కందం 4) ఆటవెలది

136. కంద పద్యంలో ఎన్ని పాదాలకు కలిపి లక్షణం చెప్తారు?

1) 3 2) 1 3) 2 4) 4

137. కింద పద్యంలో వచ్చే గణాలు?

1) గగ, భ, జ, స, నల 2) నల, నగ, భ, జ, స
3) గగ, నగ, య, ర, త 4) నల, గగ, భ, ర, స

138. కంద పద్యంలో బేసి గణంలో రాకూడని గణం ?

1) గగ 2) భ 3) నల 4) జ

139. 2, 4 పాదాల చివరి అక్షరం గురువు కావాల్సిన జాతి పద్యం?

1) ద్విపద 2) కందం 3) తరువోజ 4) మంజరీ ద్విపద

140. కంద పద్యంలో ఆరవ గణంగా ఏ గణం ఉండాలి?

1) జ 2) నల 3) మొదటి రెండూ 4) గగ

141. కంద పద్యంలోని 2, 4 పాదాల్లో మొదటి గణం మొదటి అక్షరానికి ఎన్నవ గణం మొదటి అక్షరానికి యతి మైత్రి చెల్లుతుంది?

1) 3 2) 4 3) 5 4) 2

142. ఈ కింది పద్యాల్లో జాతి పద్యం కానిది?

1) ద్విపద 2) కందం 3) తరువోజ 4) సీసం

143. 1 సూర్య 2 ఇంద్ర 2 సూర్యగణాలు వరుసగా వచ్చే పద్యం?

1) ద్విపద 2) తేటగీతి 3) ఆటవెలది 4) సీసం

144. 1, 3 పాదాలు ఒక రకంగా, 2, 4 పాదాలు మరో రకంగా ఉండే ఉపజాతి పద్యం?

1) ఆటవెలది 2) సీసం 3) తేటగీతి 4) తరువోజ

145. ఆటవెలది బేసి పాదాల్లో వచ్చే గణాలు ?

1) 3 ఇంద్ర 2 సూర్య 2) 5 ఇంద్ర 3) 5 సూర్య 4) 3 సూర్య 2 ఇంద్ర

146. ఆటవెలది 2, 4 పాదాల్లో వచ్చే గణాలు ?

1) 2 ఇంద్ర 3 సూర్య 2) 5 సూర్య 3)5 ఇంద్ర 4) 3 సూర్య 2 ఇంద్ర

147. మొదటి గణం మొదటి అక్షరానికి 4వ గణం మొదటి అక్షరానికి యతి మైత్రి చెల్లే ఉపజాతి పద్యం ?

1) ఆటవెలది 2) తేటగీతి 3) మొదటి రెండూ 4) సీసం

148. సీస పద్యంలో వచ్చే గణాలు ?

1) 4 ఇంద్ర 4 సూర్య 2) 5 ఇంద్ర 3 సూర్య
3) 5 సూర్య 3 ఇంద్ర 4) 6 ఇంద్ర 2 సూర్య

149. సీస పద్యంలో ఉండే చరణాలు ?

1) 8 2) 6 3) 4 4) 10

150. 1, 3, 5, 7 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి చెల్లే పద్యం?

1) కందం 2) ఆటవెలది 3) సీసం 4) ద్విపద

151. ప్రతీ పద్యపాదంలో మొదటి గణం మొదటి అక్షరానికి 3వ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి చెల్లే పద్యం?

1) ద్విపద 2) సీసం 3) మొదటి రెండూ 4) తేటగీతి

152. సీస పద్యం చెప్పడం ముగిసిన తర్వాత ఏ పద్యం చెప్పాలి?

1) ఆటవెలది 2) తేటగీతి 3) మొదటి రెండూ 4) కందం

153. ముత్యాల సరంలో గురువు అంటే ?

1) అర్థమాత్ర 2) 2 మాత్రలు 3) మాత్ర 4) 3 మాత్రలు

154. మాత్ర అంటే క్షణంలో ఎన్నో భాగం?

1) 3వ 2) 4వ 3) 2వ 4) 5వ

155. ముత్యాలసరం మొదటి మూడు పాదాల్లో ఉండే మాత్రల సంఖ్య?

1) 7 2) 12 3) 16 4) 14

156. ముత్యాల సరం 4వ పాదంలో ఉండాల్సిన మాత్రల సంఖ్య?

1) 7 2) 10 3) 7 నుంచి 14 4) 12

157. కింది వానిలో ప్రాస యతిని వాడకూడని పద్యం?

1) ద్విపద 2) తేటగీతి 3) ఆటవెలది 4) సీసం

158. కింది వానిలో ప్రాస నియమం లేని పద్యం?

1) ఆటవెలది 2) సీసం 3) తేటగీతి 4) ఇవన్నీ

159. సి. నారాయణరెడ్డి తన ప్రపంచ పదులు గేయంలో తూకంగా వేసే సాధనంగా వాడిన పాదం?

1) 2 2) 3 3) 5 4) 4

160. కింది వానిలో దేశీయ ఛందస్సుకు చెందని పద్యం?

1) చంపకమాల 2) ద్విపద 3) తేటగీతి 4) సీసం

161. 'ముత్యాలసరాలు' గేయంలో మొదటి మూడు పాదాల్లో మాత్రలు ఉండే పద్ధతి ?

1) 7 + 7 2) 2 + 5 : 2 + 5 3) 3 + 4 : 3 + 4 4) 5 + 5 + 4

162. గేయాల్లో ఉపయోగించే ఐదు మాత్రల గణానికి చెప్పిన పేరు?

1) త్రిస్రం 2) ఖండం 3) సంకీరం 4) మిశ్రమం

163. గేయాల్లో ఉపయోగించే 7 మాత్రల గణానికి పేరు?

1) చతురస్రం 2) సంకీరం 3) ఖండం 4) మిశ్రమం

164. 9 మాత్రల గణానికి పేరు?

1) సంకీర్ణం 2) మిశ్రమం 3) త్రిస్రం 4) చతురస్రం

165. 'పుట్టిపుట్టడు నేడు దొంగిలబోయి మాయిలుసొచ్చితా' ఏ వృత్తం?

1) శార్దూలం 2) మత్తేభం 3) మత్తకోకిల 4) స్రగ్ధర

166. 'సంతత బుణ్యశాలి యొక జాడను సంపదవాసిపోయితా' ఏ వృత్తం?

1) చంపకమాల 2) ఉత్పలమాల 3) మత్తేభం 4) శార్దూలం

167. 'ఆరంభించరు నీచమానవులు విఘ్నయాస సంత్రస్తులై' ఏ వృత్తం?

1) శార్దూలం 2) చంపకమాల 3) ఉత్పలమాల 4) మత్తేభం

168. 'సరసుని మానసంబు సరసజ్ఞుడెరుంగును, ముష్కరాధముం' ఏ వృత్తం?

1) మత్తేభం 2) ఉత్పలమాల 3) శార్దూలం 4) చంపకమాల

169. 'ఒకరింజంపి పదస్థులై బ్రతుక తామొక్కొక్కరూహింతురే' ఏ వృత్తం?

1) చంపకమాల 2) మత్తేభం 3) మత్తకోకిల 4) ఉత్పలమాల

170. 'అమృతవీణ' పదంలో వచ్చే గురు లఘువుల క్రమం ?

1) IIIUI 2) IIIUU 3) UIIUI 4) UUIUI